

# పిచ్చిది

రచన: "శ్రీకేశ్"

"వెంట్రదట ఆ పిచ్చిదాన్ని తరిమేయండి. ఊఁ చూస్తున్నారేం! పిల్లలందరూ జడుసుకొంటున్నారు చూస్తే లాభం లేదు. మీ కెవరికీ తరమడానికి చేతులు రానట్టుగా ఉన్నాయి. నేనే తరుముతాను" అంటూ క్రింద పడివున్న సూదిటి రాయిని తీశాడు రామం.

అంతవరకూ పిచ్చిపాటలు పాడుకొంటున్న ఆపిచ్చిది రామం చేతిలోవున్న రాయిని చూడగానే పాటలు ఆపి వడివడిగా అడుగులు వేసుకొంటూ ఆ వీధినుండి మరో వీధికి వెళ్ళిపోడానికి లేచింది.

వెళ్ళిపోతున్న పిచ్చిదాన్ని చూస్తూ సినిమాలోని హీరోలా "మరలా యిటువైపు వచ్చావంటే పోలీసుస్టేషన్ కి వప్పజెప్పిస్తాను" కసిగా అన్నాడు రామం.

రామం ధైర్యానికి కొంతమంది మెచ్చుకొనినా, కొంతమంది అసహ్యించుకొన్నారు.

"పాపం! ఆ పిచ్చిదేమిచేసిందని తరిమేశావు" అంది ఓ ముసలమ్మ.

రామంకు ఒళ్ళుమండించాయి ముసలమ్మ మాటలు.

"ఎంత చక్కనైన పాటలు పాడిందే!" అంటూ మొదటి ముసలమ్మకు సహాయంగా వచ్చింది రెండో ముసలమ్మ.

ఈసారి రామం వూరుకోలేక పోయాడు.

"నోటికి వచ్చే పాటలు పాడుతూవుంటుంది. చేతికి వచ్చే రాళ్ళతో కొడుతూవుంటుంది. అంత పిచ్చిదాని మీద ప్రేముంటే మీ యిళ్ళల్లో పడివుంచుకోండి" కసిగా తుఫ్ మని వుమ్మేస్తు అన్నాడు రామం.

సతీమణి పిలుపుతో వీధి తలుపులు బిడాయించి యింట్లోకి వచ్చాడు రామం.

"నేను మంచిచేసినా తప్పేలాగుంది ఈ వీధివాళ్ళకు...ఛీ...ఛీ..." అంటూ భార్య పెట్టిన టిఫిన్ తినేసి చేతులు కడుక్కొన్నాడు రామం.

"చూడు శారదా! పిల్లల్ని వీధిలోనికి పంపకు. పిచ్చిది వీధిలోని తిరుగుతుంది. పిల్లలు జడుసుకొంటారు. నేను ఆఫీసుకు పోతున్నాను. మొదట వీధి తలుపులు బిగించి నీ పనులు చూసుకో" అంటూ ఆఫీసుకు వెళ్ళిపోయాడు రామం.

భర్త చెప్పేది తు.చ. తప్పకుండ ఆచరించి వంటపనులు పూర్తి చేసుకొని నవలొకటి పట్టుకొని చదవడంలో నిమగ్నమైపోయింది శారద.

ఇంతలో తలుపు తట్టిన శబ్దం వినిపించింది వెళ్ళి తీసింది. పోస్ట్ మన్ శారదా చేతికి కవరొకటి యిచ్చి వెళ్ళిపోయాడు.

రామం ఆఫీసునుండి రాగానే శారద కవ

# సత్య సూక్తులు

***

లంచగొండితనము అంచెలంచెల మీద
అన్ని శాఖలందు అవతరించె
పైస లివ్వకున్న ఫైలు జరగదాయె
సత్య సూక్తి యిదియె జగతిదాయె

తర తరాలబట్టి భరత ఖండముచూడ
కట్టిచాకిరీకి పుట్టినిల్లు
తరము మారె తారతమ్యము పోదాయె
సత్య సూక్తి యిదియె జగతి యందు.

పొదుపు చేయుడనుచు పొద్దుగూకు వరకు
ధరల నదుపు చేయ తరముగాక
అరవ జూపె ప్రభుత ఆకాశవాణిలో
సత్య సూక్తి యిదియె జగతియందు,

రిజరు వేషనులు హరిజన గిరిజనుల
ప్రగతి కొరకు పెట్టె ప్రభుత నాడు
నేటికైన ముక్తి సాటివారికి లేదు
సత్య సూక్తి యిదియె జగతి యందు.

నూనె వనరులున్న నూనె దొరక దాయె
పిండి వంటకాలు నిండు కొనియె
కూళ్ళు నాళ్ళకింక నీళ్ళు తాలింపురా
సత్య సూక్తి యిదియె జగతి యందు.

మేని నగల కొరకు మేల్మి బంగారంబు
కొనుట సాధ్య పడని వనిత వెల్ల
గ్లాసుగాను వాడె కవరింగు నగలను
సత్య సూక్తి యిదియె జగతియందు.

చెత్త నుండి కూడ ఉత్తమ సరుకులు
చేయ వచ్చుననుచు చెప్పె గాంధి
పనికిరాని దంటు ప్రకృతిలో లేదయా
సత్య సూక్తి యిదియె జగతియందు.

తెలుగు పద్య మనిన తెలియని కవులంత
వడ్డి విరుతు మనుచు దుడ్డు పట్టె
పద్యమేమి చెడక పయనించు చుండెరా
సత్య సూక్తి యిదియె జగతియందు.

తెలుగు నవల నాల్గు దిక్కుల కెగబ్రాక
జేసినట్టి వారు తెలుగు స్త్రీలు
దినపు సీరియల్సు దిగుమతి మొదలాయె
సత్య సూక్తి యిదియె జగతియందు.

భారతీయు లంత పాశ్చాత్య సంగీత
మోజు పడిన అంత బూజు దులిపి
చాటి చెప్ప వచ్చె శంకరాభరణము
సత్య సూక్తి యిదియె జగతి యందు.

—శ్రీ తమ్మిశెట్టి రామా రావు,

రిచ్చింది రామం చేతికి. రామం ఆతృతతో విప్పిచూశాడు.

ప్రియమైన రామంకు-

నీ ప్రియస్నేహితుడు చంద్రం వ్రాయునది.

నా భార్య మతిస్థిమితం లేక ఇంటినుంచి రెండురోజుల క్రితం వెళ్ళిపోయింది. బహుశా నా భార్యను నీవు చూసుండక పోవచ్చు. అందుకు నా భార్య ఫోటో కూడ పంపుతున్నాను ఒక వేళ మీవూరు వచ్చినట్లయితే నా భార్యను కష్టడీలోనికి తీసుకొంటావని ఆశించుచున్నాను,

ఇట్లు,
ప్రియస్నేహితుడు,
చంద్రం.

చంద్రం భార్య ఫోటోను చూచి స్థాణువులా వుండిపోయాడు రామం.